## నిర్వాసితుల సమస్యపై
# సీఎస్ కు లేఖ రాస్తా

- మీ పోరాటానికి అండగా ఉంటా అధైర్యపడొద్దు
- నిర్వాసితులకు భట్టి భరోసా
- 48వ రోజు పాదయాత్రలో లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న సీఎల్పీ నేత భట్టి
- దాతర్ పల్లి రచ్చబండలో మహిళలతో మాటామంతి

4 లో



కెరటం న్యూస్
( సామాన్యుడి ఆయుధం )
గురువారం 04, మే 2023 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# సీఎం కేసీఆర్ రైతు ద్రోహి

- మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫైర్..
- వైరా, కొణిజర్ల మండలాల్లో కల్లాల్లో తడిసిన ధాన్యం పరిశీలన
- నష్టపరిహారం అందకపోవడంపై ప్రభుత్వంపై ఆగ్రహం

వైరా-కెరటం న్యూస్ ప్రతినిధి



సీఎం కేసీఆర్ రైతు ద్రోహి అని ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. వైరా నియోజకవర్గంలోని వైరా, కొణిజర్ల మండలాల్లో బుధవారం పర్యటించిన ఆయన కల్లాల్లో ఉన్న తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పొంగులేటి మాట్లాడుతూ రోజులు గడుస్తున్నా అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించడం లేదని రాష్ట్ర ప్రభుత్వం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని కల్లాల్లో ఉన్న వరి, మొక్కజొన్నను యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో తమ వర్గ నేతల ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. అదేవిధంగా వైరాలోని విప్పలమడక, కేజీ సిరిపురం, గరికపాడు, వైరాతో పాటు కొణిజర్ల మండలాల్లోని సింగరాయపాలెం గ్రామాలను సందర్శించి పలు కుటుంబాలను పరామర్శించారు. పలు శుభకార్యక్రమాల్లోనూ పొం గులేటి పాల్గొన్నారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించా రు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట విజయబాయి, బొర్రా రాజశేఖర్, సూతగాని జైపాల్, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, ధార్నా రాజశేఖర్, చింతనిప్పు సుధాకర్, ఎస్.కె. రెహమాన్, తూము వెంకటేశ్వర్లు, రాయల పుల్లయ్య, గుండ్ల కోటేశ్వరరావు, కన్నెగంటి రావు, పణితి సైదులు, నాగులు తదితరులు ఉన్నారు.



## మయూరి సెంటర్ ఆర్వోబీ మరమ్మత్తు పనులు
# త్వరగా పూర్తి చేయాలి
### అధికారులకు కలెక్టర్ వి.పి. గౌతమ్ ఆదేశం

ఖమ్మం, మే 3-కెరటం న్యూస్:

స్థానిక మయూరి సెంటర్ ఆర్వోబి మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. బుధవారం కలెక్టర్ మయూరి సెంటర్ ఆర్వోబి మరమ్మత్తు పనుల పురోగతిని క్షేత్ర స్థాయిలో తనిఖీలు చేసి, చేపట్టాల్సిన పనులు, ఇప్పటికి పూర్తయిన పనుల విషయమై అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆర్వోబి మరమ్మత్తు పనులు చేపట్టి ప్రగతిలో ఉన్నాయన్నారు. మెయిన్ బీమ్ ల, క్రాస్ బీమ్ ల మరమ్మత్తులు జరుగుతున్నట్లు తెలిపారు. స్లాబ్ క్రింది భాగంలో అవసరమైన చోట పునరుద్ధరణ పనులు జరుచున్నట్లు ఆయన అన్నారు. బీములకు గ్రౌటింగ్ పనులు 45 కు గాను 21 పూర్తయినట్లు ఆయన తెలిపారు. అప్రోచ్, ఫుట్ పాత్ ల నిర్మాణం చేయాల్సివుందన్నారు. దెబ్బతిన్న భాగాల మరమ్మత్తులు పూర్తి చేయాలన్నారు. కూలీల సంఖ్యను పెంచి, పనుల్లో వేగం పెంచాలని ఆయన తెలిపారు. అగ్రిమెంట్ సమయంలోగా పనుల పూర్తికి చర్యలు చేపట్టాలని కలెక్టర్ అన్నారు. కలెక్టర్ తనిఖీల సందర్భంగా ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్ రాధిక గుప్తా, ఖమ్మం ఆర్డీవో రవీంద్రనాథ్, ఆర్ అండ్ బి ఇఇ శ్యామ్ ప్రసాద్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ శైలజ, ఆర్ అండ్ బి ఏఇఇ విశ్వనాథ్, అధికారులు తదితరులు ఉన్నారు.



# కర్షకుల చెంతకు కిసాన్ సెల్

- నేడు ఖమ్మం జిల్లాలో టీసీసీసీ కిసాన్ సెల్ పర్యటన
- అకాల వర్షంతో నష్టపోయిన రైతుకు మద్దతు

వనం నాగయ్య-కెరటం న్యూస్



ఆకాల వర్షాల తో దెబ్బ తిన్న పంటలను అలాగే కళ్ళాల వద్ద తడిసిన మొక్కజొన్న, వరి పంటల ను పరిశీలించడానికి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ కిసాన్ సెల్ అధ్యక్షుడు సుంకట అన్వేష్ రెడ్డి, కిసాన్ సెల్ జాతీయ నాయకులు కోదండ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్, సిఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు సతీమణి అమ్మా ఫౌండేషన్ చైర్మన్ మల్లు నందిని విక్రమార్క రేపు ది.04.05.2023 గురువారం నాడు ముదిగొండ, చింతకాని,బొనకల్,మధిర మండలాల్లో ఆకాల వర్షాల తో దెబ్బతిన్న పంటలను,కళ్ళాల్ల వద్ద తడిసిన మొక్కజొన్న, వరి పంటల ను పరిశీలిస్తారు.

**పర్యటన వివరాలు:**

1. ఉదయం 10:00 గంటలకు ముదిగొండ మండలం సువర్నాపురం, చిరుమర్రీ మెయిన్ రోడ్...
2. ఉదయం 10.30 గంటలకు ముదిగొండ మండలం వల్లాపురం..
3. ఉదయం 11.15 గంటలకు చింతకాని మండలం మత్కేపల్లి (నామ వరం)
4. మధ్యాహ్నం 12.30 గంటలకు చింతకాని మండలం ప్రొద్దుటూరు
5. మధ్యాహ్నం 01.15 గంటలకు బోనకల్ మండలం ఆళ్లపాడు
6. మధ్యాహ్నం 01.45 గంటలకు బోనకల్ మండలం రాయన్న పేట
7. మధ్యాహ్నం 02.30 గంటలకు మధిర మండలం సిరిపురం.

**లంచ్ బ్రేక్ మధిర..**

8. సాయంత్రం 04.30 గంటలకు ఎర్రుపాలెం మండలం ఎర్రుపాలెం

కావున ఆయా మండల పరిధిలోని మండల పార్టీ అధ్యక్షులు, మరియు పార్టీ అన్ని విభాగాల నాయకులు మండల ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు,మాజీ ప్రజా ప్రతినిధులు, ఇంచార్జ్లు కార్యకర్తలు,రైతులు అధిక సంఖ్యలో పాల్గొని నాయకుల పర్యటనను విజయవంతం చేయాలని కాంగ్రెస్ ఒక ప్రకటనలో కోరింది.

# మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి విస్తృత పర్యటన





### బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవంలో పొంగులేటి

**తిరుమలాయపాలెం, కెరటం న్యూస్**

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి తిరుమలాయపాలెం మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా గోల్ తండా గ్రామంలోని ఆంజనేయ స్వామి గుడి ప్రారంభోత్సవ, బొడ్రాయి ప్రతిష్ఠా మహోత్సవంలో పాల్గొన్నారు. ప్రత్యేక పూజలు చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఆలయ అభివృద్ధికి భవిష్యత్తులోనూ తోడ్పాటు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పొంగులేటిని ఆలయ నిర్వాహకులు ఘనంగా సత్కరించారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబీ స్వర్ణకుమారి, రామసహాయం నరేష్ రెడ్డి, చావా శివరామకృష్ణ, గోల్ తండా సర్పంచ్ బానోత్ రంగా, సైదా, పోట్ల ప్రవీణ్ ఉన్నారు.

### ఖమ్మం రూరల్ మండలంలో...

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా తీర్థాల, రెడ్డిపల్లి గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబి స్వర్ణకుమారి, జిల్లా నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిషోర్ రెడ్డి, సూదగాని ఉపేందర్, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, మెండె వెంకటేష్ యాదవ్, గునగంటి రమేష్, చారి, భూక్య కల్యాణ్, మహేష్, ప్రవీణ్, ప్రభాస్, యువనేత గోపి, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు తదితరులు ఉన్నారు.

### ఖమ్మం నగరంలో..

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం నగరంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా వాసిరెడ్డి పంక్షన్ హాల్, బల్లెపల్లి, పుట్టకోట, కొత్తూరు తదితర ప్రాంతాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట మద్దినేని బేబీ స్వర్ణకుమారి, కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్ మలీదు జగన్, దుంపల రవి, మైనారిటీ నాయకులు ఇమామ్ భాయ్, ఎయిర్టెల్ నర్సింహారావు, యువనేత గోపి తదితరులు ఉన్నారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీ రవిచంద్ర

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ లు (టీ యూ డబ్ల్యూ జే) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అస్కానీ మారుతిసాగర్ కూతురు సాయిచరిత,శ్రీహర్షల పెళ్లి ఘనంగా జరిగింది.నగరంలోని కూకట్ పల్లి ప్రగతినగర్ కేజీఆర్ కన్వెన్షన్ సెంటరులో బుధవారం ఉదయం జరిగిన ఈ పెళ్లికి ఎంపీ రవిచంద్ర హాజరై నూతన వధూవరులకు పుష్పగుచ్ఛ మిచ్చి, అంక్షితలు వేసి ఆశీస్సులు అందజేశారు. మారుతీసాగర్,మాధవి దంపతులు, శ్రీహర్ష తల్లీదండ్రులు గుమ్మడి జనార్ధన్, అనూరాధ,వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులకు ఎంపీ వద్దిరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.

## వైరా లో కింగ్ బకెట్ బిర్యాని సెంటర్ ను ప్రారంభించిన మాజీ ఎంపీ పొంగులేటి



**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం జిల్లా వైరా మున్సిపాలిటీలోని పాత బస్టాండ్ సెంటర్లో గల నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్ బకెట్ బిర్యాని సెంటర్ ను మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యాపార అభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని మంచి రుచికరమైన వంటకాలను అందించి ప్రజల ఆదరాభిమానాలు పొందాలని కోరారు ఈ సందర్భంగా బిర్యానీ నిర్వాహకులతో కేక్ కట్ చేశారు రెస్టారెంట్ నిర్వాహకులైన వట్టి కొండ వినీత్, వడ్డే హరీష్‌లను పొంగిలేటి అభినందించారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర మార్కెడ్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, మున్సిపల్ చైర్మన్ జైపాల్, కొనిజర్ల ఎంపీపీ గోసు మధు, రాజశేఖర్, సైదులు, రహీం, తదితరులు పాల్గొన్నారు.



## ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్లక్ష్యం పట్ల కాంగ్రెస్ ఆగ్రహం

### ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై గంటకు పైగా ధర్నా, రాస్తారోకో

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలలో సకాలంలో కాంటాలు వేయడంలో నిర్వాహకుల నిర్లక్ష్యం పట్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆగ్రహం వ్యక్తం చేసింది. కొనుగోలు కేంద్రాల నిర్వహకుల నిర్లక్ష్యం, ప్రభుత్వాలసత్వానికి నిరసనగా జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు స్థానిక బౌద్ధ స్తూపం క్రాస్ రోడ్డు వద్ద గల ఖమ్మం కోదాడ ప్రధాన రహదారిపై ధర్నా రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పువ్వాళ దుర్గాప్రసాద్ రాయల నాగేశ్వరరావు మాట్లాడుతూ ఒకవైపు అకాల వర్షాలతో ఆరుగాలం కష్టపడి పండించిన ధాన్యం కళ్ళముందే తడిసి ముద్దవుతుంటే ఏమి చేయాలో పాలు పోక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను మొక్కుబడిగా ఏర్పాటు చేశారే తప్ప వాటి నిర్వహణ పట్ల అధికారుల పర్యవేక్షణ కరువైందన్నారు. విషయం తెలుసుకున్న స్థానిక ఎస్సై జి స్రవంతి, తహసిల్దార్ ధార ప్రసాద్ అక్కడికి చేరుకొని సకాలంలో కాంటాలు వేయిస్తామని కాంగ్రెస్ నాయకులకు సర్ది చెప్పడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ సేవాదళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు, నేలకొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు భూక్యా చిన్నా నాయక్, చిట్టా సైదారెడ్డి, ఉన్నం వెంకటేశ్వర్లు, మాగం సైదులు, గండు జానయ్య, కందుల గురనాథం, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు, శ్రీనాథ్, పగిడిమర్రి అజయ్, వంగూరి బాలాజీ, ధనవత్ హరి, సంతోష్, కోలికపోంగు శశి, గట్టిగుండ్ల విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమ్మెకు సంఘీభావం



**కారేపల్లి, కెరటం న్యూస్**

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమ డిమాండ్ల సాధనకై సింగరేణి మండల ఎంపీడీవో కార్యాలయం ముందు సమ్మె చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా ఉపాధ్యక్షులు గౌరవనీయులు పగడాల మంజుల గారు సంఘీభావం తెలియజేస్తూ న్యాయపరమైన పంచాయితీ కార్యదర్శుల డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఇతర నాయకులు పాల్గొన్నారు.

## అవినీతికి పాల్పడిన ఎమ్మెల్యేల చిట్టా బయట పెట్టాలి

**కల్లూరు, కెరటం న్యూస్ ప్రతినిధి**

భారతీయ జనతా పార్టీ ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొప్పు భాషా పిలుపుమేరకు ఈరోజు సత్తుపల్లి మండల తాసిల్దార్ కి దళిత బంధు పథకం లబ్ధిదారుల నుండి లంచం తీసుకుని లబ్ధిదారుల ఎంపిక చేసిన ఎమ్మెల్యేలు వారి అనుచరుల వివరాలు ప్రభుత్వం వెంటనే వెల్లడించి వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని కోరుతూ వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి మాడుగుల చిన్నికృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల అభ్యున్నతి కోసం దళిత బంధు పథకం ప్రవేశపెట్టామని బీరాలు పలికిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఈ పథకాన్ని అవినీతికి అడ్డగా మార్చుకుందని అన్నారు. స్వయాన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ తమ పార్టీ ఎమ్మెల్యేలు మూడు లక్షల వరకు ఒక్కో యూనిట్ కి కమిషన్ వసూలు చేశారని ప్రతినిధుల సమావేశంలో పేర్కొనడం జరిగిందని అన్నారు. ఎమ్మెల్యేలు కాక వారి అనుచర గణం కూడా ఈ పథకం అమలులో తీవ్ర అవినీతికి పాల్పడ్డారని చివరకు దళితులకు అందవలసిన ప్రజాధనాన్ని కాజేశారని వెంటనే ముఖ్యమంత్రి కేసీఆర్ తమ వద్ద ఉన్న అవినీతి ఎమ్మెల్యేల



చిట్టా,మరియు ఎమ్మెల్యేల అనుచరుల చిట్టాన్ని బయటపెట్టాలని వారు డిమాండ్ చేశారు. రాజ్యాంగ స్ఫూర్తిని కాలరాస్తూ అధికారులు చేయవలసిన లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియను ఎమ్మెల్యేల ప్రజాప్రతినిధుల చేతిలో పెట్టడం అవినీతికి మూల కారణమని లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలో వారు తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని ఎంపిక ప్రక్రియను తిరిగి అధికారులకు అప్పగించాలని ఆయన కోరారు. ప్రజాస్వామ్యానికి కలంకంగా మారిన ఆ అవినీతి ఎమ్మెల్యేలను వెంటనే బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి మండల బిజెపి అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్ పట్టణ, పట్టణ అధ్యక్షులు ఆచంట నాగ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## చింతకాని మండలంలో మాజీ ఎంపీ పొంగులేటి పర్యటన

**చింతకాని, కెరటం న్యూస్**



ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి చింతకాని మండలంలో బుధవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా మండలంలోని నాగులవంచ, నేరడ, పంది పళ్లపల్లి తదితర గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకలకు హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. పట్టువస్త్రాలను కానుకగా సమర్పించారు. అదేవిధంగా చింతకాని మండల కేంద్రంలో జరుగుతున్న జేపీఎస్ ఉద్యోగుల సమ్మెకు సంఘీభావం తెలిపి ప్రసంగించారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు. ఈ పర్యటనలో పొంగులేటి వెంట డాక్టర్ కోటా రాంబాబు, కన్నెబోయిన సీతారామయ్య, కిలారు మనోహర్, నారపోగు వెంకటేశ్వర్లు, మందడపు శ్రీను, కొల్లి ఉపేందర్, బొరా వీరబాబు, గుండ్ల రాంబాబు, వలమల నాగేశ్వరరావు, వలమల వెంకటరామారావు తదితరులు ఉన్నారు.

# ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్

**వనం నాగయ్య, కెరటం న్యూస్**



పాల్వంచ రవిచంద్ర ఆహ్వానం మేరకు వాగ్దేహి ఫిల్లింగ్ స్టేషన్ ప్రారంభోత్సవంలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వర్లు, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో కలిసి ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ పాల్వంచ నగరంలో వాగ్దేహి



ఫిల్లింగ్ స్టేషన్ ను ముఖ్య అతిథులతో కలిసి వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ రవిచంద్రకి మరియు వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.



# విజయవంతమైన సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు

**నేలకొండపల్లి కెరటం న్యూస్**

గత రెండు రోజులుగా స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణంలో సిఎస్సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్వహించిన సంపూర్ణ ఆరోగ్య పరీక్షలు విజయవంతంగా ముగిశాయి. ఈ ఉచిత వైద్య శిబిరాన్ని తొలుత మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సాయికిరణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ వైద్య క్యాంపులో తెలంగాణ రాష్ట్ర భవన ఇతర నిర్మాణ కార్మిక సంక్షేమ మండలి ద్వారా జారీ చేయబడిన లేబర్ కార్డు ఉన్న వారికి ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించడం జరిగిందన్నారు. వైద్య శిబిరంలో 60 రకాల రక్త పరీక్షలతో పాటు మరో పది రకాల యూరిన్ పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. భవిష్యత్తులో జరగబోయే వైద్య శిబిరాలను అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఎస్సి హెల్త్ కేర్ అండ్ వెల్నెస్ సర్వీసెస్ లిమిటెడ్ జిల్లా కోఆర్డినేటర్ వి అనిరుద్ మోహన్, స్థానిక పిహెచ్సి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# జేపీఎస్ లను బేషరతుగా రెగ్యులర్ చేయాలి



## ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు డిమాండ్

**చింతకాని, కెరటం న్యూస్**

రాష్ట్రంలో పనిచేస్తున్న జేపిఎస్ లను చెక్ పవర్ తో కూడిన రెగ్యులర్ చేయాలని ఏఐటీయూసీ జిల్లా తోట రామాంజనేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ఆరవరోజు సమ్మెలో కూర్చున్న జేపిఎస్ ల సమ్మెకు చింతకాని లో మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచాయతీరాజ్ చట్టం 2018 ప్రకారం ప్రతి గ్రామ పంచాయతీకి ఒక పంచాయతీ కార్యదర్శులు ఉండాలని చట్టం చేసినందు వల్లనే జేపీఎస్లు ఎంపిక అయ్యారన్నారు. ఆ చట్టంలో పటిష్టం గా అమలు చేయడంలో జేపిఎస్ ల పాత్ర కీలకమైంది అన్నారు. గతంలో గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఉన్న చెక్కు పవర్ తో పాటు అన్ని అధికారాలను జెపిఎస్ లు కూడా అన్వయించాలని అందుకోసం పంచాయతీరాజ్ చట్టం 2018 ని సవరణ చేయాలని ఆయన కోరారు. చనిపోయిన జెపిఎస్ కుటుంబానికి 20 లక్షల ఆర్థిక సాయంతో పాటు కుటుంబ సభ్యులలో ఒకరికి కారుణ్య నియమాంకం కింద ఉద్యోగం ఇవ్వాలని,నాలుగు సంవత్సరాల ప్రవేశం పిరియడ్ ని కూడా ఇన్ సర్వీస్ గా పరిగణించి రెగ్యులర్ చేయాలని, ఓపీఎస్, కన్వర్టెడ్ జెపిఎస్,లను కూడా భేషరతుగా రెగ్యులర్ చేయాలన్న తదితర డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. 317 జి వో కారణంగా ఉద్యోగాలు కోల్పోయిన 17 మంది ఓపిఎస్ లను చేస్తున్న వెంటనే తిరిగి తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కూచిపూడి రవి సిపిఐ మండల సహాయ కార్యదర్శి దూసరి గోపాలరావు మండల నాయకులు వేమిరెడ్డి సీతారామి రెడ్డి వేముల జానకి రామ్ బట్టు రాజు వరపర్ల రాము మండల కాంగ్రెస్ నాయకులు రామారావు తదితరులు పాల్గొన్నారు.



# నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మట్టా దయానంద్

**పెనుబల్లి, కెరటం న్యూస్**

పెనుబల్లి మండలం బయ్యన్నగూడెం గ్రామానికి చెందిన జీడిమెట్ల వెంకట సత్యనారాయణ (లేటు)-చెన్నమ్మ కుమార్తె భవాని మరియు వెంకటకృష్ణ నిశ్చితార్థ వేడుకలో కాబొయ్యే వధూవరులను ఆశీర్వదించిన,ఖమ్మం జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్..ఈ కార్యక్రమంలో మాధవ్,కావాటి శ్రీను,దొడ్డా శ్రీనివాసరావు,ఇమ్మనేని ప్రసాదరావు,సాయి శ్రీనివాస్,ఈలప్రోలు నారాయణ మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం సానుభూతి పరురాలు మృతి

## నివాళులర్పించిన నున్నా

## మృతురాలి నేత్రాలు నేత్రానిధికి అందజేత

**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్**



మండలంలోని కాచిరాజుగూడెం గ్రామానికి చెందిన సిపిఎం సానుభూతిపరాలు గుడిసే రాములమ్మ (75) బుధవారం మృతి చెందారు. రాములమ్మ మృదేహంపై సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు ఎర్ర జెండా కప్పి నివాళులర్పించారు. రాములమ్మ మృతురాలి కుటుంబానికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. మృతురాలి అల్లుడు పొన్నం వెంకటరమణ సిపిఎం పార్టీలో క్రియాశీలకంగా పనిచేస్తున్నారు. మృతురాలి నేత్రాలను నేత్రనిధికి దానం చేశారు. మృతురాలికి ఒక కుమారుడు, కుమార్తె ఉన్నారు. రాములమ్మ మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సిపిఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్,నాయకులు అద్దంకి తిరుమలయ్య, కారుమంచి గురవయ్య,పొన్నం మురళి,పొన్నం భాస్కరరావు,చాంద్ పాషా,వేలాద్రి,యల్డి వెంకట రమణ, రామనాథం,షేక్ సైదులు తదితరులు ఉన్నారు.

# ఇండో బ్రిటిష్ పాఠశాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్**



మద్దెల విజయ్ ఆహ్వానం మేరకు పల్లెగూడెంలో నూతనంగా నిర్మిస్తున్న ఇండో బ్రిటిష్ పాఠశాల నిర్మాణ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొని, భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ గారు మద్దెల విజయ్ కుమార్ కి, వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో రూరల్ మండలం ఎంపీపీ బెల్లం ఉమా గారు మరియు స్థానిక బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపిని గద్దె దించడమే కమ్యూనిస్టుల లక్ష్యం

## ఫాసిస్టు మతోన్మాద బిజెపిని గద్దె దించడమే కమ్యూనిస్టుల లక్ష్యం

## కమ్యూనిస్టులు బలపడటంతోనే ప్రజల హక్కులకు రక్షణ

## గోంగూర మురళి రెండవ వర్ధంతి సభలో సిపిఎం నేత భూక్యా వీరభద్రం

**కొణిజర్ల, కెరటం న్యూస్**



దేశంలో పరిపాలిస్తున్న పాసిస్తూ మతోన్మాద బీజేపీ పరిపాలనను గద్దె దించడం కోసం ప్రజలందరూ కలిసి రావాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు భూక్యా వీరభద్రం కోరారు. మండల పరిధిలోని లక్ష్యం పురం గ్రామంలో సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు గోంగూర మురళి రెండవ వర్ధంతి సభ సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో చింతపల్లి ప్రసాద్ అధ్యక్షతన జరిగినది వర్ధంతి సభకు ముఖ్యఅతిథిగా హాజరైన భూక్యా వీరభద్రం మాట్లాడుతూ దేశంలో ప్రజలందరికీ రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులను కాలరాస్తూ ప్రజా హక్కులు లేకుండా చేస్తున్న బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించడం కోసం కమ్యూనిస్టులు కృషి చేస్తున్నారని రాబోయే కాలంలో ప్రజలను సమీకరించి బలమైన ప్రజా ఉద్యమాన్ని నిర్మిస్తామని ఆయన అన్నారు 9 సంవత్సరాల పరిపాలనలో దేశ ప్రజలకు ఒరిగింది ఏమీ లేదని తెలిపారు. గ్రామీణ ప్రాంతంలో ఉన్న ఇల్లు లేని పేదలకు రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షలు కేంద్ర ప్రభుత్వం 10 లక్షలు ఇళ్ల నిర్మాణం కొరకు కేటాయించాలని డిమాండ్ చేశారు. కమ్యూనిస్టులు అన్ని వర్గాల ప్రజల హక్కుల కోసం పోట్లాడుతుందని గుర్తు చేశారు గోంగూర మురళి గ్రామంలో ప్రాంతంలో ప్రజలకు అనేక సేవలు చేశారని గుర్తు చేశారు అమర వీరుల ఆశయ సాధన కోసం కమ్యూనిస్టుల బలోపేతం కోసం కార్యకర్తలందరూ కృషి చేయాలని కోరారు. స్థూపం వద్ద పూల మాలతో ఘనంగా నివాళులర్పించి పార్టీ పథకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు మండల నాయకులు హరిచంద్ గ్రామ కార్యదర్శి జట్ల రవికుమార్ కావూరి సత్యనారాయణ ధరావత్ నంధ్యా నాయక్ నరసింహారావు గోంగూర కనకయ్య, వెంకటేశ్వర్లు, రామయ్య, గోంగూర శివ నారాయణ ,కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కమ్యూనిస్టులు లేని చట్టసభలు దేవుడు లేని దేవాలయాలు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం

**నేలకొండపల్లి, కెరటం న్యూస్**

కష్టజీవులు కార్మికుల రక్తంలో నుంచి పుట్టిందే ఎర్రజెండాని పార్టీ కార్యాలయాలలో నాయకులు తీర్మానం చేసి రంగులతో అద్దింది కాదని సిపిఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని రాయగూడెం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మేడే వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. తొలుత గ్రామంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పెద్ద ఎత్తున తమ్మినేనికి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు. ఎర్రజెండాలు చేతబట్టి భారీ ప్రదర్శన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్రధాన సెంటర్లో ఏర్పాటు చేసిన పార్టీ జెండాను తమ్మినేని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ నాయకులు దుగ్గి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ఎర్రజెండా 140 ఏళ్ల చరిత్రలో కూలి కోసం, భూమి కోసం, పేద ప్రజల విముక్తి కోసం ప్రపంచ దేశాలలో అనేక ఉద్యమాలు ఉవ్వెత్తిన ఎగసి కమ్యూనిస్టు రాజ్యాలు స్థాపించబడ్డాయన్నారు. ఫలితంగా ధనిక పేద, కులం మతం, ఉన్నవాడు లేనివాడు అని తేడాలు లేకుండా ప్రజలంతా సమానత్వంతో కూడిన హక్కులు, సాంఘిక సంక్షేమ ఫలాలు అందించబడ్డాయిన్నారు. భారతదేశంలో కూడా కులమత వ్యత్యాసాలు పోవాలని, కూలి పెంచాలని, భూమి పంచాలని అనేక పోరాటాలు ఎర్రజెండా నాయకత్వంలో సాగించడం జరిగిందన్నారు. ఫలితంగా అనేక హక్కులు, చట్టాలు సాధించడంతోపాటు పేదలందరికీ ఉపాధి కల్పించాలనే సదుద్దేశంతో కమ్యూనిస్టుల సహకారంతో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని సాధించడం జరిగిందన్నారు. నేడు దేశంలోని బిజెపి ప్రభుత్వం కమ్యూనిస్టు ఉద్యమాలతో సాధించిన అనేక హక్కులు, చట్టాలను నిర్వీర్యం



చేసేందుకు కుట్ర చేస్తుందని విమర్శించారు. అందులో భాగంగా జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకానికి భారీగా నిధులు తగ్గించిందన్నారు. నిత్యవసర ధరల భారంతో పేదోడు బతికే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలను పెద్దవాళ్ళకి కారు చౌక కట్టబెడుతూ రాజకీయ లబ్ధి కోసం మతాల మధ్య చిచ్చు పెడుతూ ఘర్షణ వాతావరణం సృష్టిస్తుందన్నారు. పౌర హక్కులకు భంగం కలిగిస్తూ ప్రశ్నించిన వారిపై దేశద్రోహులనే పేరుతో అక్రమ కేసులు బనాయించి జైల్ల పాలు చేస్తుందన్నారు. రాజ్యాంగ వ్యవస్థలను బలహీనపరుస్తూ అనాగరికమైన మనుధర్మ శాస్త్రాలను ప్రవేశ పెట్టేందుకు కుట్ర చేస్తుందన్నారు. ఈ నేపథ్యంలో దేశవ్యాప్తంగా బిజెపి వ్యతిరేక శక్తులను కూడగట్టి రానున్న మేడే నాటికి దేశాన్ని అధోగతి పాలు చేస్తున్న బిజెపిని గద్దె దించడం ఖాయమన్నారు. కమ్యూనిస్టులు లేని చట్టసభలు దేవుడు లేని దేవాలయాలతో సమానమని అభివర్ణించారు. రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలపై ముఖ్య మంత్రిపై ఒత్తిడి తీసుకొచ్చి పరిష్కారానికి కృషి చేయ నున్నట్లు తెలిపారు. 13 లక్షల ఎకరాల పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని, ధరణి సమస్యలు పరిష్కరించాలని, మధ్యతరగతి ఉద్యోగులు, టీచర్లు, ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

గ్రామపంచాయతీ కార్మికులను రెగ్యులర్ చేయాలని, రైతులకు రుణమాఫీ చేయాలని, పేదలందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని, దళితులకు దళిత బంధు పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని కోరుతూ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. రానున్న కాలంలో దేశంలో రాష్ట్రంలో బిజెపి వ్యతిరేక శక్తులతో కలిసి ఉద్యమాలను మరింత ఉధృతం చేసి ఎర్రజెండాను యధా స్థానానికి తీసుకొచ్చేందుకు అవిశ్రాంతంగా కృషి చేయనున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమంలో పార్టీ పాలేరు నియోజకవర్గ ఇంచార్జ్ బండి రమేష్, జిల్లా నాయకులు గుడ వర్తి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కె.వి రామిరెడ్డి, నాయకులు ఏటుకూరి రామారావు, పగిడి కత్తుల నాగేశ్వరరావు, భూక్య కృష్ణ, డేగల వెంకటేశ్వరరావు, మారుతి కొండలరావు, శీలం అప్పారావు, పోతనబోయిన పెరుమాళ్ళు, శాఖ కార్యదర్శి లింగన బోయిన కొండలరావు, సురేష్, దుగ్గి నరసింహారావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు చెయ్యాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

కొనుగోలు కేంద్రాలలో ధాన్యం కొనుగోళ్ళ ను వేగవంతం చేయాలని, పలుమార్లు వచ్చిన అకాల వర్షాలు, ఈదురుగాలుల వల్ల నష్టపోయిన రైతాంగానికి తక్షణమే నష్టపరిహారం చెల్లించాలని, అఖిల భారత ప్రగతిశీల రైతు సంఘం (ఏఐపికెఎస్)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గుర్రం అచ్చయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు బుధవారం రామ నరసయ్య విజ్ఞాన కేంద్రం, ఖమ్మం నందు జరిగిన అఖిలభారత ప్రగతిశీల రైతు సంఘం జిల్లా కార్యవర్గ సమావేశంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ అకాలవర్షాలు, ఈదురు గాలులు వల్ల పంటలు పూర్తిగా దెబ్బతిన్నాయి. మొదటి దఫా వర్షాలుకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎకరానికి రు. 10000/- నష్టపరిహారం ప్రకటించారు. కానీ, అవి ఏమాత్రం రైతుకు సరిపోవు అయినా అవి కూడా రైతులకు నేటికీ అందలేదు. మిర్చి పంట 33% నష్టం జరిగితేనే పరిహారం వర్తిస్తుందని అది కూడా తోటలోనే నష్టం జరిగితే పరిహారం అందుతుందని అధికారులు అంటున్నారు. మిర్చిని నష్టపరిహారం జాబితా నుంచి తొలగించారు. అలాగే పలు దఫాలుగా కురిసిన వర్షాల వల్ల పంట నష్టం తీవ్రంగా జరిగింది . ఈ పంటలకు నష్టపరిహారం ప్రకటించలేదు. కేవలం మొదటి దఫా వచ్చిన వర్షాలకే నష్టపరిహారం వర్తిస్తుందని మిగతా వర్షాలకు జరిగిన నష్టానికి నష్టపరిహారం వర్తించదని అధికారులు అంటున్నారు. వర్షాలు అర్ధరాత్రి పూట రావడంతో కల్లాలలోని ధాన్యం , మొక్కజొన్న,మిర్చి పూర్తిగా తడిసిపో యింది. కొనుగోలను వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు మరియు నాగేశ్వరరావు ఆవుల వెంకటేశ్వర్లు నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరరావు మారుతి మల్లయ్య గంటా శ్రీనివాసరావు ఎడ్లపల్లి నవీన్ వెంకటస్వామి పాల్గొన్నారు.

# నిర్వాసితుల సమస్యపై సీఎస్ కు లేఖ రాస్తా

## మీ పోరాటానికి అండగా ఉంటా అధైర్య పడొద్దు నిర్వాసితులకు భట్టి భరోసా

## 48వ రోజు పాదయాత్రలో కుటుంబ సమేతంగా లక్ష్మీనరసింహుడిని దర్శించుకున్న సీఎల్పీ నేత భట్టి

## దాతర్ పల్లి రచ్చబండలో మహిళలతో మాటామంతిని కొనసాగించిన భట్టి

**యాదగిరిగుట్ట నుండి కెరటం న్యూస్ ప్రత్యేక ప్రతినిధి**

పీపుల్స్ మార్చ్ పాదయాత్రలో భాగంగా సీఎల్పీ నేత భట్టి విక్రమార్క 48వ రోజు యాదగిరిగుట్ట నుంచి పాత గుట్ట, గొల్ల గుడిసెలు, దాతర్ పల్లి, రాళ్ల జనగాం లప్ప నాయక్ తండ, భువనగిరి నియోజకవర్గం బసవపురం గ్రామం వరకు పాదయాత్ర కొనసాగించారు. యాదగిరిగుట్టలో ఉదయం ఏడు గంటలకు కుటుంబ సమేతంగా శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనం పొందుకొని స్వామివారి ప్రసాదం స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ పండితులు వేదమంత్రోచ్చారణ స్వాగతం పలికి స్వామివారి పూజా కైకర్యాలు నిర్వహించారు. ఆ తర్వాత కొండ కింద ఉన్న ఆటో కార్మికుల దీక్ష శిబిరాన్ని సందర్శించి వారు చేస్తున్న పోరాటానికి మద్దతు తెలిపారు. దాతరుపల్లి లోని రచ్చబండ దగ్గర ప్రజలను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల మేరకు



మూడు ఎకరాల భూమి, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు, పింఛన్లు, ఇతర సంక్షేమ పథకాల గురించి ఆరా తీశారు. తెలియని నిత్యవసర వస్తువుల ధరలు గ్యాస్ ధరను ప్రస్తావిస్తూ కాంగ్రెస్ అధికారంలోకి వస్తే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, ఇల్లు కట్టుకోవడానికి 5 లక్షల రూపాయల సాయం, ఏకకాలంలో రెండు లక్షల రైతులకు రుణమాఫీ ఇస్తామని చెప్పారు. రాళ్ల జనగాం గ్రామం మీదుగా బస్వాపూర్ రిజర్వాయర్ కు చేరుకున్నారు. 48 రోజులుగా దీక్ష చేస్తున్న లప్ప నాయక్ తండ గ్రామ ప్రజలను కలిసి వారి పోరాటానికి సంపూర్ణ మద్దతు తెలిపారు. రిజర్వాయర్లు తనకున్న అరెకరం భూమి పోయిందని తనకు నలుగురు ఆడబిడ్డలు ఉన్నారని వారి పెళ్లిళ్లు ఎలా చేయాలని నిర్వాసితురాలు భారతి ఆవేదన వ్యక్తం చేసింది. ఇద్దరు కుమార్తెలను పిజి వరకు చదివించిన కొలువులు రావట్లేదని, ఉద్యోగాలు వచ్చే



సమయంలో ప్రశ్న పత్రం లీకేజీ కావడం తమ పిల్లల భవిష్యత్తు అంధకారంగా మిగిలిందని కన్నీటి పర్యంతమవుతూ మీరే మమ్మల్ని ఆదుకోవాలంటూ వేడుకున్నది. అదేవిధంగా తన ఐదెకరాల భూమి రిజర్వాయర్లు పోవడంతో తమకు ఎలాంటి దిక్కు లేదని సత్తమ్మ మొరపెట్టుకున్నది. తనకి ఇద్దరు ఆడబిడ్డలు ఉన్నారని, అందులో ఒక బిడ్డ వికలాంగురాలని కూలి చేసి ఆమెను ఎట్ల సాదుకోవాలని ఆవేదన వ్యక్తం చేసింది. ఇంకో బిడ్డ మొగుడు ఇటీవల ఆత్మహత్య చేసుకోవడంతో ఆమె కూడా వచ్చి తన ఇంటి మీద ఉందని ఇప్పుడు తనకు ఎలాంటి ఆధారం లేకుండా వీళ్ళందరిని ఎట్లా సాకాలని కన్నీళ్లు పెట్టుకుంది. మా భూములను బలవంతంగా గుంజుకునే బదులు ఇంత విషం ఇచ్చి చంపేస్తే ఈ ప్రభుత్వానికి మంచి ఉంటదని ఆక్రశాన్ని వెలగెక్కింది. నిర్వాసితుల ఆవేదనను విన్న తర్వాత భట్టి విక్రమార్క భావోద్వేగానికి గురయ్యారు. సూపర్ రిజర్వాయర్లు తమ గ్రామం పూర్తిగా ముంపున గురవడంతో పాటు వ్యవసాయ భూములు కోల్పోతున్నామని వీటికి ప్రభుత్వం నామమాత్ర పరిహారం మాత్రమే ఇస్తున్నదని నిర్వాసితుడు రవికాంత్ భట్టి విక్రమార్క దృష్టికి తీసుకువచ్చారు. రిజర్వాయర్లు కోల్పోయే భూములకు నాలుగు విడతలుగా నోటిఫికేషన్లు ఇచ్చి నాలుగు రకాలుగా పరిహారం డిక్లేర్ చేశారని, మార్కెట్ ధర ప్రకారం పరిహారం ఇవ్వడం లేదని వెల్లడించారు. 26 ఎకరాలకు ఐదు నెలల కింద అవార్డు ప్రకటించి ఇప్పటివరకు పరిహారం ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని వెల్లడించారు. ఆర్ఎన్ఆర్ ప్యాకేజీలు ఇండ్ల నిర్మాణానికి 12.61 లక్షల రూపాయలు ఇవ్వాల్సిన ప్రభుత్వం కేవలం 7.61 లక్షలు రూపాయలు మాత్రమే ఇవ్వడానికి ముందుకు వస్తున్నదని దీనివల్ల అమాయకులమైన గిరిజనులం ఆగమైపోతామని మమ్మల్ని మీరే ఆదుకోవాలని వేడుకున్నారు. నిర్వాసితుల సమస్యపై కచ్చితంగా అసెంబ్లీలో లేవనెత్తి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి తగిన న్యాయం చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో పార్లమెంట్లో తీసుకువచ్చిన 2013 భూ సేకరణ చట్టం ప్రకారమే నిర్వాసితులకు పరిహారం చెల్లించాల్సిన పాలకులు చట్టాన్ని ఉల్లంఘించడం నేరమే అన్నారు. నేరం చేసే పాలకులకు పాలించే అర్హత లేదని పేర్కొన్నారు. బసాపురం రిజర్వాయర్ నిర్వాసితుల సమస్యను త్వరగా పరిష్కరించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కి లేఖ రాస్తానని నిర్వాసితుల పోరాటానికి అండగా ఉంటానని అధైర్యపడుద్దని భరోసా ఇచ్చారు.